Vol/సంపుటి: 1 | No./సంచిక: 295 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in బుధవారం, 24 మే 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# ప్రపంచ మేలు కోసం భారత్ కృషి

ఆస్ట్రేలియాలో మోడీ పర్యటన

- రెండు దేశాలను ఏకం చేస్తున్న ఎనర్జీ ఎకానమీ, ఎడ్యుకేషన్ పాలసీ: ప్రధాని
- భారత్‌లో నైపుణ్యానికి కొదవ లేదు
- ఏ దేశం ఆపదలో ఉన్నా భారత స్పందిస్తుంది
- త్వరలో బ్రిస్బేన్‌లో రాయబార కార్యాలయం ప్రారంభం
- ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ

## 150 దేశాలకు కరోనా వ్యాక్సిన్ పంపిణీ: ప్రధాని మోడీ

**సిడ్నీ మే 23 (యదార్థవాది)** ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి లాంటిదని, ప్రపంచ మేలు కోసం కూడా భారత్ కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. 'వసుదైక కుటుంబం' అన్నది భారత్ నినాదమని, మొత్తం ప్రపంచాన్ని ఒక కుటుంబంలా చూస్తున్నామని స్పష్టం చేశారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో 150 దేశాలకు వ్యాక్సిన్లు అందజేయడం గర్వంగా ఉందని మోదీ అన్నారు. పాల ఉత్పత్తిలో భారత్ నెం.1 గా విస్తరించిందని, ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత బలపడిరదన్నారు. గత 9 ఏళ్లలో 500 మిలియన్ బ్యాంక్ ఖాతాలు తెరిచామన్న మోదీ..భారత్‌లో నైపుణ్యానికి కొదవలేదన్నారు. భారత్‌లోని ఫిన్‌టెక్ విప్లవాన్ని ప్రపంచమంతా చూస్తోందని ప్రవాస భారతీయులకు వివరించారు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా..భారతదేశం స్పందిస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ ఇండియాలోనే జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ..పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడిరచారు. భారత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా చెప్పారు. కామన్ వెల్త్, కర్రీ, క్రికెట్ అనేవి భారత్ ఆస్ట్రేలియా దేశాలను కలుపుతున్నాయని.. ఎనర్జీ, ఎకానమీ, ఎడ్యుకేషన్ అనేది కూడా రెండు దేశాలను ఏకం చేస్తున్నాయని వివరించారు. భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని.. ఇది రెండు దేశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రపంచంలోని ఏ దేశం అయినా ఆపదలో ఉందీ అంటే మొదటగా స్పందించేది భారత్ మాత్రమేనన్నారాయన. అందుకే భారత్ ను విశ్వగురుగా గుర్తిస్తున్నారని స్పష్టం చేశారు త్వరలో బ్రిస్బేన్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. భారత్`ఆస్ట్రేలియా మధ్య విమాన సర్వీసులు కూడా పెంచుతామన్నారు. గత పదేళ్లలో భారత్ సాధించిన పురోగతి, భారతదేశ గొప్పదనాన్ని మోదీ ప్రవాసులకు వివరించారు. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని అంతా కోరుకుంటున్నారని ప్రధాని మోదీ తెలిపారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మిగతా 2లో..



## ఏపీకి రూ.2 వేల కోట్ల రుణం

**సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఏపీకి ఆర్‌బిఐ అందజేత**

**అమరావతి మే 23 (యదార్థవాది)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆర్బీఐ మరో రెండు వేల కోట్ల రూపాయల అప్పు ఇచ్చింది. మంగళవారం సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ప్రభుత్వం రూ. రెండు వేల కోట్ల రుణం తెచ్చింది. రూ. వెయ్యి కోట్లు 11 సంవత్సరాలకు 7.36 శాతం వడ్డీ, మరో వెయ్యి కోట్లు 15 సంవత్సరాలకు 7.30 శాతం వడ్డీకి రుణం తీసుకుంది. కాగా ఇప్పటికే ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎంలో మిగతా 2లో..



## మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కు

**కాంట్రాక్టులు, కమీషన్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవు: ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్ మే 23 (యదార్థవాది)** ధాన్యం కొనుగులో విషయంలో రైస్ మిల్లర్లతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కొనుగోళ్లలో జరగుతున్న జాప్యం, మిల్లర్ల కొర్రీలు చూస్తుంటే ఇది అర్థం అవుతోందని అన్నారు. ఆరుగాలం మిగతా 2లో..



## డిసెంబర్‌లో అయోధ్య తొలి దశ నిర్మాణం పూర్తి

**అయోధ్య,మే23(యదార్థవాది)** అయోధ్యలోని రామమందిరం నిర్మాణం మొదటి దశ పూర్తి చేసి డిసెంబరుకల్లా భక్తుల కోసం తెరుస్తామని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా వెల్లడిరచారు. ఈ ఏడాది డిసెంబర్ 30 నాటికి ఆలయ నిర్మాణం మొదటి దశ పూర్తవుతుందని, 2024 చివరి నాటికి మొదటి, రెండవ అంతస్థులకు తుది మెరుగులు దిద్దుతామని మిశ్రా తెలిపారు. డిసెంబరు నెలలోనే రాముడి దర్శనం కోసం ఆలయాన్ని భక్తుల కోసం తెరవనున్నట్లు ఆయన తెలిపారు. రామమందిరాన్ని మూడు దశల్లో నిర్మిస్తామని మిశ్రా పేర్కొన్నారు. 2020వ సంవత్సరం ఆగస్టు 5వ తేదీన జరిగిన భారీ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామాలయానికి శంకుస్థాపన చేశారు. రామ మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నిపేంద్ర మిశ్రా భక్తుల కోసం మహా ఆలయాన్ని ఎప్పుడు తెరుస్తారనే విషయాన్ని తాజాగా వెల్లడించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఐదు మండపాలు ఇతర పనులను మొదటి దశలో పూర్తి చేస్తామని మిశ్రా చెప్పారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గత వారం అయోధ్యలోని ఆలయంలోని రాళ్లపై చెక్కిన విగ్రహాల ఫోటోలను పంచుకుంది. వచ్చే ఏడాది నాటికి రాముడి విగ్రహం కాకుండా, ఆలయంలో హిందూ శాస్త్రాల ఆధారంగా 3,600 విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ప్రధాన ఆలయంతో పాటు ఈ సముదాయంలో మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్‌లు, పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని మిశ్రా వివరించారు.



## సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు

**న్యూఢిల్లీ మే23(యదార్థవాది)** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ తుది ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ మే 23న విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఫలితాలను చూసుకోవచ్చు. దేశవ్యాప్తంగా మొత్తం 933 మంది అభ్యర్థులు యూపీఎస్సీ ఎంపిక చేసింది. కేటగిరీలవారీగా జనరల్`345, ఈడబ్ల్యూఎస్`99, ఓబీసీ`263, ఎస్సీ`154, ఎస్టీ`72 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇక సర్వీసులవారీగా చూస్తే.. ఐఏఎస్‌కు 180 మంది, ఐఎఫ్ఎస్`38 మంది, ఐపీఎస్`200 మంది, సెంట్రల్ సర్వీసెస్`ఎ`473 మంది, గ్రూప్`బి సర్వీసులకు 131 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో అమ్మాయిలు మరోసారి సత్తా చాటారు. మొదటి నాలుగు ర్యాంకులను అమ్మాయిలే సాధించడం విశేషం. వీరిలో ఇషితా కిశోర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో మెరవగా గరిమ లోహియా, ఉమా హారతి ఎన్. స్మృతి మిశ్రా తర్వాతి నాలుగు ర్యాంకుల్లో నిలిచి సత్తాచాటారు. సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు అదరగొట్టారు. వీరిలో జీవీఎస్ పవన్ దత్తా 22 ర్యాంకుతో మెరవగా శాఖమూరి శ్రీసాయి అర్షిత్ 40వ ర్యాంకు, ఆవుల సాయికృష్ణ మిగతా 2లో..

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు టీడీపీ హామీ

**పాదయాత్రలో లోకేశ్‌ను కలసిన న్యాయవాదులు**



**నంద్యాల మే 23 (యదార్థవాది)** తెలుగు దేశం పార్టీకి న్యాయవాదులు, న్యాయ వ్యవస్థపై అపారమైన గౌరవమర్యాదలు ఉన్నాయని యువనేత లోకేశ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిరి సుప్రీం కోర్టులో ఒకమాట, బయట మరొక మాట చెప్పమన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేసి తీరుతామని హామీ ఇచ్చారు. తమకు వ్యతిరేకంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులపై ప్రభుత్వంలో కీలకస్థానాల్లో ఉన్నవారే సోషల్ మీడియాలో విషం చిమ్మడం దారుణమన్నారు. రాష్ట్ర మిగతా 2లో..



## 27న నీతి ఆయోగ్ భేటీ

**సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై అధికారులతో సీఎం జగన్ సమీక్ష**

**అమరావతి మే23(యదార్థవాది)** నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా సిఎం జగన్ కీలక ఆదేశాలు ఇచ్చారు. నీతి ఆయోగ్ సమావేశంలో వివిధ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించడంతో పాటు, కేంద్రం నుంచి సహాయాన్ని కోరనున్నట్లు వెల్లడిరచారు. ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు,పెట్టబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళాసాధికారత, ఆరోగ్యం,పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి, గతి శక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై నీతిఆయోగ్ పాలక మండలి చర్చించనున్నది. కీలక రంగాలకు సంబంధించి మిగతా 2లో..

## అభివృద్ధి అంటే ఫ్యాక్టరీలు పెట్టడం కాదు



- ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేశాం
- నాలుగేళ్లుగా ప్రజారంజక పాలన
- జగన్ పాలన చూసి కడుపు మంటతో నున్న విపక్షాలు
- అవినాశ్ విషయంలో అనవసర కథనాలు
- నాలుగేళ్ల పాలనపై మీడియాతో సజ్జల

2లో..

డోర్నకల్, మే 23 (యదార్థవాది) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని ఇటీవల 15 రోజులు సమ్మె చేసిన సంగతి తెలిసింది అనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకుంది మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా జూనియర్ కార్యదర్శులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రభుత్వానికి పంచాయతీ కార్యదర్శులు ధన్యవాదములు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ కార్యదర్శి వెంకటేష్, సాయి సంపత్ కళ్యాణ్ నరేష్ వెంకటేష్ ప్రవీణ సుధారాణి రామకృష్ణ నవీన్ ప్రణవి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని ఇప్పించండి అక్కా చెల్లెళ్ల ఆవేదన




తిరుపతి, మే 23 (యదార్థవాది) మా నాన్న, తమ్ముడు దౌర్జన్యాలను అడ్డుకొని మా భూమిని మాకు ఇప్పించాలని సుశీల, యశోద అక్క చెల్లెల్లు ఆవేదన వ్యక్తంచేశారు. తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం దుర్గిపేరి గ్రామం లో మా నాన్న కి సంబంధించి 20 సెంట్లు భూమిని మా చిన్నాన్న సింగం సుగ్రీవ రెడ్డి తమకు సగభాగం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాడని అన్న కుమార్తెలు సుశీల, యశోదలు ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మీడియా ముందు వారు కన్నీటి పర్యవంతం అవుతూ మాట్లాడారు. తాము స్పందన కార్యక్రమాలలో ఫిర్యాదులు చేసినా ఫలితం లేక పోయిందన్నారు. కారణం అదే గ్రామ సర్పంచ్ మునిరామిరెడ్డి, మాజీ సర్పంచ్ మునిరెడ్డిలతో కలిసి తమకు అన్యాయం చేయాలని తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేక మీడియా ముందుకు రావాల్సి వచ్చిందనిన్నారు.

## గంగమ్మ జాతరలో మోహిత్ రెడ్డి పూజలు

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



తిరుపతి రూరల్, మే 23 (యదార్థవాది) తిరుపతి రూరల్ మండలం అవిలాల, వెంకటపతి నగర్ పంచాయతీల్లో మంగళవారం జరిగిన గంగమ్మ జాతరలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందడి చేశారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్లి జాతర జరిగే గ్రామాల్లో సమర్పించారు. అవిలాల పంచాయతీ అంబేద్కర్ కాలనీలో గంగమ్మ తల్లికి సారెను తీసుకు వెళ్లిన మోహిత్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లోకనాథ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అలాగే వెంకటపతి నగర్ పంచాయతీలో చిన్ని యాదవ్ తన అనుచరులతో కలసి మోహిత్ రెడ్డికి ఘనస్వాగతంపలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత మోహిత్ రెడ్డి స్థానికులతో కలిసి సరదాగా కొంత సమయం అమ్మవారి ఆలయం వద్దగడిపారు. ఈక్రమంలో పలువురు యువకులు ఆయనతో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

## సర్వేలన్నీ బీజేపికే అనుకూలం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి



రాజేంద్రనగర్, మే 23 (యదార్థవాది) భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సమావేశం రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్.బి.ఆర్ గార్డెన్ లో జరిగింది. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండెల లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు కూతవేటు దూరంలో ఉన్నాయని పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రధాని ప్రవేశ పెట్టిన అన్ని పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని ఈ ఎన్నికల్లోజిల్లాలోనిఅన్నిఅసెంబ్లీస్థానాలను కైవసం చేసుకోబోతున్నమని అన్ని సర్వేలు బీజేపీకి అనుకూలంగా చూపుతున్నాయని అన్నారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం సహనం కోల్పోయి బీజేపీ కార్యక్రమాలను అధికార దుర్వినియోగంతో అనగతొక్కలని చూస్తుందని ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా భయపడే పార్టీ బీజేపీ కాదని ప్రజల కోసం ప్రజల పక్షాన ఎంతకైనా పోరాడతామని పేర్కొన్నారు. కాషాయం జెండా గుండె నిండా పెట్టుకొని ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం రవీందర్ రెడ్డి ఎన్. మల్లారెడ్డి ఉపేందర్ రెడ్డి జి. యోగానంద కొమరయ్య కొప్పుల నరసింహ రెడ్డి మల్లేష్ యాదవ్ రాచూరి రాజశేఖర్ టి. సుధాకర్ రెడ్డి బొక్క బాల్ రెడ్డి అడికే రాజు సత్యనారాయణ ముదిరాజ్ ఎస్.విజయ్ ఏ జనార్ధన్ ఎస్.వెంకటేష్ కే.సొల్కర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు 66 లక్షల ఏడు వేల 656 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి మరీ పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక్క లక్ష ఒక వంద 16 రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం



ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనా లాంటి సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికే పెద్ద పీట వేశారని అన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అధినాయకత్వంలో పురపాలక మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోందని తెలిపారు. ప్రజలకు కావాలసిన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతమైన పథకం ఉండడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. మేనిఫెస్టోలో లేకున్నా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రాష్ట్రంలో అమలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీం లను ఏర్పాటు చేయడం జరిగింది. గర్భినీ స్త్రీల కోసం, పుట్టిన పిల్లలకోసం కేసీఆర్ కిట్టు అందజేయడం జరుగుతుంది. పల్లెల అభివృద్ధే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, పల్లెల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని అందని గ్రామాలకు త్వరలో అందిస్తామని అన్నారు. పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూటిక తీపించడం జరిగింది. నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేయించడం జరిగింది. కుల సంఘ భవనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దళిత బంధు దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# నఖిలి వ్యాపారులపై క్రిమినల్ కేసులు

నరసింహులపేట, మే 23 (యదార్థవాది) రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని స్థానిక ఎస్సై మంగీలాల్. ఏఈఓ రామకృష్ణ అన్నారు. తక్కువ ధరకు లభిస్తున్నాయనే ఉద్దేశంతో ప్యాకింగ్, బార్ కోడింగ్ పరిశీలించి అనుమానాస్పదంగా ఉండే విత్తనాలను కొనుగోలు చేయవద్దని చెప్పారు. మంగళవారం మండలం కేంద్రం తో పాటు పెద్ద నాగారం. పడమటి గూడెం. పలు గ్రామాలలో ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ విత్తన ఉత్పత్తి కేంద్రాల నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, కాలం గడువు ముగిసిన విత్తనాలను విక్రయించకూడదన్నారు. రైతులు దిగుబడి సాధనలో సఫలీకృతమ య్యేందుకు ప్రభుత్వం రైతులకు భద్రత కల్పిస్తూ నాణ్యమైన విత్తనాలు మాత్రమే వారికి అందజేయాలనే ఉద్దేశంతో పలు పగడ్బందీ చర్యలను తీసుకున్నదని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సందర్భంలో సదరు కంపెనీలకు చెందిన విత్తనాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు పంటల సాగులో ఎలాంటి నష్టాలకు గురవ్వకుండా ఉండేందుకు పోలీసు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసేపోయే బదులు పంటల సాగు



ప్రారంభంలో నిపుణులను సంప్రదించి వారి సూచనల ప్రకారం కొనుగోలు చేసి అధిక దిగుబడులను సాధించాలని తెలిపారు. దిగుబడి సాధనలో ఆశించిన స్థాయిలో విఫలమై నష్టపోవద్దని చెప్పారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహార మందులను విక్రయించే వ్యాపారులు, మధ్యదళారీలు, ఏజెన్సీల నిర్వాహకులపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తీవ్రతను బట్టి అమలు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను విక్రయించే వారికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీసులు, సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచి నగదు పారితోషికాన్ని అందజేస్తామని తెలిపారు.

# పేదలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు

మహబూబాబాద్, మే 23 (యదార్థవాది) వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలియజేసారు. మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉన్నత అధికారులుతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక వివరిస్తూ. జిల్లాలో సబ్ సెంటర్‌లు పూర్తి కావస్తున్నాయన్నారు. కంటివెలుగు కార్యక్రమంను వేగవంతంగా చేపడుతున్నామని అదేరీతిలో ప్రిస్క్రిప్షన్ గ్లాస్ అందజేస్తున్నా మన్నారు. మెడికల్ కళాశాల పనులు పర్యవేక్షిస్తున్నామని, హాస్పిటల్, హాస్టల్ నిర్మాణ పనులు నాణ్యతతో శరవేగంగా



పూర్తిచేయుస్తున్నట్లు వివరించారు. వైద్య శాఖ మంత్రి మాట్లాడుతూ. జిల్లాకు వైద్యుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుపుతూ 30కి పైగా అస్టెంట్ ప్రొఫెసర్ లను నియమించడం జరిగిందని...వైద్య సేవలలో ప్రతి నిరుపేదకు ఆధునిక వైద్యం అందుబాటులో ఉండే విధంగా సేవలను ప్రజల చెంతకు చేరేలా చర్యలు తీసుకుంటూ మరింత విస్తృత ప్రచారం చేయాలన్నారు. సి.పి.ఆర్. విధానం పై అవగాహన పరచాలని, ప్రతి ఒక్కరితో గుండెకు రక్తం సరఫరా అయ్యేందుకు శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదైతున్నందున ఉపాధిహామీ కూలీలకు షేడ్ నెట్స్ వేయించాలని, త్రాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ వెంట ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రావు, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, ఉప వైద్య అధికారులు అంబరీష, ఉమా గౌరీ, కంటి వైద్య నిపుణులు సత్యనారాయణ, డాక్టర్ సుధీర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఉమ మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ అకాడమీ నేతృత్వంలో పోటీలు






## విజేతలకు బహుమతులు అందజేసిన వడ్ల మధుసూదన్ చారి

కూకట్పల్లి, మే 23 (యదార్థవాది) కూకట్ పల్లి 124 డివిజన్, అల్విన్ కాలనీ, ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ ఆర్గనైజ్ చేసిన నాన్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్లో, అండర్ టెన్ అండర్ 12, అండర్ 14 బాలురు బాలికలు మిక్స్ ఈవెంట్స్ లో పాల్గొనడం జరిగింది. మెన్ సింగల్స్ డబుల్స్ జరిగాయి. ఇందులో 100 మందికి పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు, తమిళనాడు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్ నుండి వీరు పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరపున వడ్ల మధుసూదన్ చారి ముఖ్య అతిథిగా విచ్చేసి, టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారికి మోమెంటోలు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు చీఫ్ కోచ్ కే.నర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరపున సీనియర్ జర్నలిస్ట్. వడ్ల మధుసూదన్ చారి, మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని అంతేకాకుండా అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనడం వల్ల మన దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఇలాంటి ఒక క్రీడలకు ప్రోత్సాహం ఇస్తూ కే. నరసింహ తానే ఆర్గనైజర్ గా ఉంటూ కోచ్గా కూడా వ్యవహరించడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు మరెన్నో ఆయన నిర్వహించాలని భవిష్యత్తులో మంచి క్రీడాకారులను మన దేశానికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిత్య సుభాష్ టెన్నిస్ నిర్వాహకులు, చీఫ్ కోచ్ కే. నరసింహ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి ఎంతో ఆసక్తితో కనబరిచి తన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆదరించి వారికి సరైన శిక్షణ అందించి వారిని ఒక స్థాయిలో చూడాలన్నదే నా కోరిక అని తెలిపారు. ఇప్పటికే 40 నేషనల్ టైటిల్స్ కొట్టామని ఇంకొంతమంది ఇంటర్నేషనల్ కోసం ట్రై చేస్తున్నట్టుగా తెలిపారు. ఇంకా ఇలాంటి క్రీడలను మరెన్నో ప్రోత్సహించి భారతదేశానికి మంచి క్రీడాకారులని అందించడమే నా కర్తవ్యం అని తెలిపారు. అదేవిధంగా నేను చేస్తున్న ఈ కృషికి ప్రభుత్వం కానీ లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థలు కానీ తన వంతు మాకు తోడుగా నిలిస్తే ఇంకా ఎన్నో అద్భుతాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్నందుకు కాను క్రీడాకారులకు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోట లో ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ కోచ్ మాకు అందించిన ప్రోత్సాహం, ట్రైనింగ్ వాళ్ళనే మేము ఈ విజయం సాధించగలిగామని ఈ విజయం ఇంతటితో ఆగకుండా రాష్ట్రస్థాయిలో అంతర్రాష్ట్ర స్థాయిలో పాల్గొని మా సత్తా చాటుతామని తెలిపారు.

## జూన్ 4 న.. కొత్తగూడెంలో సీపీఐ ప్రజా గర్జన

### భద్రాద్రి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసన



భద్రాచలం, మే 23 (యదార్థవాది) ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ సమైక్యతకు సమగ్రతకు భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెం కేంద్రంలో జరిగే సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునిల్ కుమార్ కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బహిరంగ సభ నిర్వహణ జరుగుతుందని బహిరంగ సభ నిర్వహణలో భాగంగా భద్రాద్రి సమస్యలపై ప్రజా గర్జన వేదిక ద్వారా సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తామని జూన్ 4వ తేదీన జరిగే బహిరంగ సభలో సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని ప్రజలందరూ జయప్రదం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ లంకపల్లి విశ్వనాథ్ బత్తుల నరసింహులు. దొడ్డిపట్ల శివప్రసాద్. మారెడ్డి గణేష్ కొలిపాక శివ.జాడి వెంకట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవల పరిశీలన



గజపతి నగరం, మే 23 (యదార్థవాది) : విజయనగరం జిల్లాలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్న రోగుల బాగోగులను తెలుసు కోవడంలో భాగంగా ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త ఉప్పు అప్పలరాజు ఆదేశాల మేరకు మంగళవారం గజపతినగరం ప్రాంతీయ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ రోగులను టీం లీడర్ ముత్యాల నాయుడు కలిశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స ఉచితంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయాలపై ఆరా తీశారు. ఆసరా పథకం లబ్ధిదారులకు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర జెర్రిపోతుల ప్రదీప్ పైడి నాయుడు గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మరణానంతరం నేత్రదానం



చొప్పదండి, మే 23 (యదార్థ వాది) చొప్పదండి పట్టణంకు చెందిన కొట్టె లక్ష్మణ్ (58) మరణించగా వారి కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండికి సమాచారం అందించి నేత్రదానం చేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వారు వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు కొట్టె లక్ష్మణ్ నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, వారు భౌతికంగా మరణించినా వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఃఖంలోను ఉదారత చాటిన మృతుని కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపి నేత్రదాత కొట్టె లక్ష్మణ్ కి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన అధికారులు



అమరావతి, మే 23 (యదార్థవాది) : అమరావతి మందడం గ్రామంలో నూతన వివాహ దంపతులను ఆశిర్వ దించిన రాష్ట్ర కమిషనర్ ప్రత్తి పాటి శామ్యూల్ జోనాథన్ నీ సన్మానీస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ప్రక్కన పాస్టర్ సుగుణ రావు పంచాయతి రాజ్ నాయకులు కట్టేపోగు పున్నారావు కృష్ణా జిల్లా అధ్యక్షులు పాల్ సుబ్రహ్మణ్యం కార్యదర్శి రాజశేఖర్ తదితులున్నారు.



## కర్నూలు బస్ స్టాండ్ లో మజ్జిగ పంపిణీ

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**కర్నూలు మే 23(యదార్థవాది)** శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్టిసి బస్టాండ్ లోని 12వ ప్లాట్ ఫారం నందు గత 53 రోజులుగా గుబ్బ వెంకట రమణ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత మంచినీరు మజ్జిగ వితరణ కేంద్రం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఎన్నో గ్రామాల నుండి బస్టాండుకు చేరుకునే ప్రజలతో పాటు ఆటో డ్రైవర్లు,ఆర్.టి.సి.బస్సు డ్రైవర్లు, కండక్టర్లు, హమాలీలు దాహార్తిని తీర్చుకుని, వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవలను వేనోళ్ళ శ్లాఘించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కర్నూలు శాఖ కార్యనిర్వాహకులు డా. మల్లు వేంకటరెడ్డి, లలితా పీఠం పీఠాధిపతులు గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి చలివేంద్రాన్ని సందర్శించి ట్రస్ట్ కో- ఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, టీం లీడర్ తూర్పాటి నారాయణ, నాగిశెట్టి తదితర నిర్వాహకులను అభినందించారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే భేటీ



**పటాన్ చెరు మే 23(యదార్థవాది)** జిహెచ్ఎంసి పరిధిలోని భారతి నగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపట్ట బోయే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ కు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలోని కార్పొరేటర్ల బృందం వినతిపత్రం అందించారు. మంగళవారం హైదరాబాదు లోని బల్దియ ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి కమిషనర్ లోకేష్ కుమార్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మూడు డివిజన్ల పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాల్సి వస్తుందని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు అనుగుణంగా సత్వరమే నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**



**హబ్సిగూడ మే 23 (యదార్థవాది)** హబ్సిగూడ డివిజన్ శ్రీనివాసపురం కమిటీ హాల్ లో రిపేర్ వర్క్ లను, కాలనీ రోడ్ ప్యాచ్ వర్క్ పనులను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులతో కలిసి పరిశీలించారు. జిహెచ్ఎంసి ఏఈ సాయి కిరణ్ తో కలిసి కమ్యూనిటీ హాల్ , కాలనీ రోడ్లను పరిశీలించి పలు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ రిపేరింగ్ పనులు కాలనీలలోని రోడ్డు ప్యాచ్ వర్క్ లను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఓగిరాల మూర్తి, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముషిగంపల శివ గౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సమావేశంలో
## ఉప్పల్ కార్పొరేటర్



**ఉప్పల్ మే 23 (యదార్థవాది)** గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి హాజరయ్యారు. త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ అనుసరించాలని వ్యూహాలు ప్రతి వ్యూహాలపై పార్టీ నేతలు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. 2024 టార్గెట్ లక్ష్యంగా నాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మన ఊరి మనబడి కార్యక్రమం ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మన ఊరు మన బడి ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై మంగళవారం ఉదయం పటాన్ చెరు మండల పరిషత్ సమావేశం మందిరంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో మొదటి 15,అమీన్ పూర్ మండల పరిధిలో 8,పటాన్ చెరు మండల పరిధిలో 14,రామచంద్రపురం మండల పరిధిలో 10 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.వచ్చేనెల 12వ తేదీ లోపు పనులు పూర్తిచేసి,ఆయా పాఠశాలలకు అప్పగించాలని అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిధుల కొరత ఉంటే వెంటనే సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం 100 శాతం విజయం సాధించాలంటే సంపూర్ణంగా సహకరించాలని కోరారు.అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనులు మందకోడిగా సాగడంపై లిస్టులో పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించి,ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్,జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి,కుమార్ గౌడ్, ఎంపీపీ దేవానందం, కార్పొరేటర్లు, మెట్టు కుమార్ యాదవ్ పుష్ప నగేష్, మున్సిపల్ చైర్మన్ లలితా రెడ్డి,వైస్ చైర్మన్ రాములు గౌడ్,నరసింహా గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చిలుకానగర్ లో ఉచిత వైద్య శిబిరం

**చిలుకా నగర్ మే 23 (యదార్థవాది)** వీఐపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ , మల్లారెడ్డి హాస్పిటల్స్ సౌజన్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఒబైద్ ఆధ్వర్యంలో చిలుకా నగర్ డివిజన్ లోని కళ్యాణపురిలో సామాజిక భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోగ్య తెలంగాణ దిశగా వైద్య శాఖలో ఎన్నో సవరణలు మార్పులు చేస్తూ ముందుకు సాగుతున్నారని, 28 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య భద్రత విషయంలో అండగా ఉంటున్నారని అన్నారు, ప్రతి మనిషి తమ సామాజిక



బాధ్యతగా తన సంపాదన నుండి ఎంతో కొంత పేద ప్రజలకు సహాయపడుతూ ముందుకు సాగాలని, ఆ దిశగా విఐపి హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించారు. పేద ప్రజల నివాస ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకం. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని సంస్థ వారిని కోరుకుంటున్నామని అన్నారు వారి సేవలు మరింత విస్తరింప చేయాలని అన్నారు. చిల్కానగర్ డివిజన్ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని బిపి షుగర్ లాంటి వ్యాధుల బారిన పడకుండా వారు ఇచ్చే ఉచిత మందులను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ క్యాంపులో ఉచిత బిపి, షుగర్ టెస్ట్ ల తో పాటు, దంతాలకు సంబంధించిన ఎటువంటి సమస్యలైనా, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వైద్య అధికారులు, జనరల్ మెడిసిన్ వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిలుకా నగర్ డివిజన్ నాయకులు బజార్ జగన్,ఎద్దుల కొండల్ రెడ్డి, జావీద్ భాయ్ కాజా మొయినుద్దీన్ బింగి శ్రీనివాస్ ఎండి షఫీ మాకదూమ్ భాయ్,ఉపేందర్ ముద్దం శ్రీనివాస్ ఫోటో బాలు ఎండి హనీఫ్ ఘోస్, ఎస్.కె షఫీ, నేషనల్ డైరెక్టర్ జాంగిర్ నేషనల్ సెక్రెటరీ అహ్మద్ మియాన్, శబా వివిధ విభాగాల డాక్టర్లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల బస్తీలో అపరి శుభ్రత
# పేరు గొప్ప ఊరు దిబ్బగా భూపాల్ నగర్

**రాజేంద్రనగర్ మే 23(యదార్థవాది):** భూపాల్ నగర్ వాసుల సమస్యలు గాలికి వదిలేసిన ప్రజా ప్రతినిధులు.సర్కిల్ పరిధిలోని భూపాల్ నగర్ వాసుల కష్టాలు పట్టించుకునే నాథుడే లేడా ? ప్రభుత్వాలు మారిన పాలకులు మారలే కానీ భూపాల్ నగర్ వాసుల బ్రతుకులు మాత్రం అలాగే ఉన్నాయని అత్తాపూర్ డివిజన్ బీజేపి ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ అన్నారు.తొమ్మిదేళ్లుగా స్వచ్ఛ రాజేంద్రనగర్ కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజేంద్రనగర్ అత్తాపూర్ డివిజన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు ఏనాడు భూపాల్ నగర్ వాసుల సమస్యలను పట్టించుకున్న దాఖలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.మురిగిపోయిన పళ్ళు కుళ్లి పోయిన జంతువుల కాళేబరాలు కూరగాయలు చెత్త ఇంటి నిర్మాణ డిస్మేంటల్ పోసి చెత్తకుప్పలను గుట్టలుగా పేర్చినా పాలకులు చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర గణతంత్ర దినోత్సవం నాడు జండాలు ఎగరవేసి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప మిగితా రోజుల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు బస్తిని స్థానికులను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని మండిపడుతున్నారు.రోడ్లు ఊడిచే స్వీపర్లు చెత్త సేకరించే స్వచ్ఛత ఆటోల డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న ప్రజలు నివసించే భూపాల్ నగర్ వాసుల వేదన వినేది ఎవరని ప్రశ్నిస్తున్నారు.జీహెచ్ఎంసి అధికారులు కిషోర్ కుమార్ ఏరియా సూపర్వైజర్ రాజు రాంకి అధికారి అర్జున్ లతో మాట్లాడి రోడ్డుపైకి విస్తరించిన చెత్తే కుప్పలను జేసీబీ సహాయంతో తొలగించారు సాయి యాదవ్. ఇప్పటికైనా ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రంలో
## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**పెద్దపల్లి మే23 (యదార్థవాది)** శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఏఎంసి మార్కెట్ ఆవరణలో ఐకెపి , సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రంలో పులి దామోదర్ రెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు పులి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా హమాలి సోదరులకు రైతులకు నిర్వాహకులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి ఇంద్రకరణ్ రెడ్డి పులి రాంరెడ్డి రైతులు హమాలి సోదరులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి మృతికి జెడ్పిటిసి నివాళులు



**ముస్తాబాద్,మే 23(యదార్థవాది)** గొల్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ పందిర్ల బాలరాజుగౌడ్ అనారోగ్యంతో గత నాలుగు రోజుల క్రితం అకాల మరణం చెందడంతో జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు విషయం తెలుసుకొని బాలరాజు ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.గత ముప్పై ఐదు సంవత్సరాలుగా పల్లెలో గ్రామీణ వైద్యుడిగా అతడు ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని దిగులు చెందవద్దని లక్ష్మణ్ రావు భరోసా ఇచ్చారు.వారి వెంటే సెస్ డైరెక్టర్ కృష్ణహరి,పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు పిల్లి కిషన్,ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్,అందే సురేశ్,కొండ ఆంజనేయులు,గడ్డిసురేశ్, తదితరులు కలరు,అంతకు ముందు రోజు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, అశ్విని నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన విషయం పాఠకులకు విదితమే, ఆర్ఎంపీగా.ప్రజలతో ఉన్న సంబంధం అతని సేవలకు నిదర్శనమని నాయకులు కొనియాడడం విశేషం.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**రాజేంద్రనగర్ మే 23(యదార్థవాది)** పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరికీ బాధ్యత అని బిజేఎంపీ ఒకటవ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు.కార్పొరేషన్ పరిధి జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం వీకర్ సెక్షన్ కాలనీలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులో అన్ని వీధులను మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు కార్పొరేటర్. ఈమేరకు ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని అన్నారు.మన పరిసరాల చుట్టూ ఎలాంటి చెత్త చేదారం లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ వార్డు జవాన్ రామాంజనేయులు నరేష్ యాదగిరి సుభాష్ రాము మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో అక్రమ నిర్మాణాలు

**నాచారం మే 23 (యదార్థవాది)** నాచారం డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ హనుమాన్ నగర్ సర్వే నంబర్ 20 లో అక్రమంగా షెడ్డు, సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుపై వరకు షెడ్డు నిర్మాణం చేయడం ఎలాంటి అనుమతి లేకుండా డ్రైనేజ్ పైప్ లైన్ ని మెయిన్ పైపులైన్ లో కలపడం విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎవరైనా యజమాని తీరుపై ప్రశ్నిస్తే డబ్బులు ఇచ్చి కడుతున్నాం అంటూ సమాధానం చెబుతూ డ్రైనేజ్ పైప్ లైన్ ని అనుమతి లేకుండా కల్పవద్దని అక్కడ స్థానికులు చెప్పిన రాత్రికి రాత్రి పైప్ లైన్ వేసి డ్రైనేజ్ పైప్ లైన్ కలిపాడని స్థానికులు తెలిపారు. అదేవిధంగా అక్రమ నిర్మాణాల్లో ప్రభుత్వ అధికారుల స్థానికులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని స్థానికులు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు అందాల్సిన వారికి అందిన తర్వాతనే నిర్మాణానికి అనుమతి, ఎలాంటి జిహెచ్ఎంసి అనుమతి పత్రాలు కానీ ఉండవు ఒకవేళ అధికారులు నోటీసులు జారీ చేసిన నాటి నుంచి క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలి. తనిఖీలు నిర్వహించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలి అక్రమ నిర్మాణాలు జరిగితే వెంటనే వాటిని నివారించాలి. ఇందుకోసం ఖచ్చితమైన నిబంధనలు



## డబల్ ఇండ్ల దరఖాస్తు తేదీని పొడిగించాలి

**ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎండీ ఆఫ్రోజ్**



**పెబ్బేరు మే 23 (యదార్థవాది)** డబుల్ బెడ్రూం దరఖాస్తుల తేదీని పొడిగించాలని ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ కోరారు. పెబ్బేరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డబల్ బెడ్రూం ఇచ్చినటువంటి ఇళ్ల దరఖాస్తుల తేదీని పొడిగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కులం, ఆదాయం సర్టిఫికెట్లను సకాలంలో ప్రజలకు అందించాలని మంగళవారం తహసీల్దార్ అబ్రహం లింకన్ కు వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఎంఐఎం మండల జనరల్ సెక్రటరీ అరిఫ్,ఆమెర్,సమీర్ పాల్గొన్నారు.



## గురుద్వారలో
# ప్రత్యేక ప్రార్థనలు

**గోల్నాక మే 23(యదార్థవాది)** సిక్కుల ఐదవ మత గురువు అర్జున్ దేవ్ అమరుడైన దినాన్ని పురస్కరించుకొని అంబర్ పేట గురుద్వారా సాహెబ్ హరి గోబింద్ పురిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిక్కు మతస్తులు ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ అధ్యక్షుడు బాగ్ సింగ్, హర్దీప్ సింగ్, చరణ్ జీత్ సింగ్, దల్జిత్ సింగ్, గురుదీప్ సింగ్, ఠాకూర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

